Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

సోమవారం, 07 అక్టోబర్ 2024
పేజీలు: 06



## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా మద్ది చంద్రకాంత్ రెడ్డి నియామకం

### 33 సంవత్సరాల సీనియార్టీకి గుర్తింపు

**బిక్కనూర్, అక్టోబర్ 6 సూర్య మేజర్ న్యూస్:**




జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి నియమితులయ్యారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి నమ్మిన బంటుగా ఉన్న చంద్రకాంత్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ నుండి, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, రామేశ్వర్ పల్లి గ్రామ ఎంపీటీసీగా విధులు నిర్వహించి, ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా, రాజీవ్ .....

మిగతా.. 2 లో

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి

**నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్**



ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుపొందేలా పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను రాష్ట్ర జెడ్పిటిసిల ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి, నాగిరెడ్డిపేట మాజీ జెడ్పిటిసి సభ్యుడు ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి కోరారు. ఆదివారం హైదరాబాదులో మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసినట్లు కలిసినట్లు మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో రావు పర్యటించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.

## 2.27 కోట్ల చేప పిల్లలు వదిలేలా ప్రణాళికలు

### - చెరువుల్లో వదిలే ముందు చేప పిల్లల నాణ్యత పరిశీలన

**నిజామాబాద్, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్**



మత్స్యకార కుటుంబాలకు చేయూతను అందించేందుకు వంద శాతం సబ్సిడీపై జిల్లాలోని ఆయా చెరువులలో ఈ నెల 7వ తేదీ సోమవారం నుండి చేప పిల్లలను విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం తెలిపారు. జిల్లాలోని 396 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలలోని సుమారు 24వేల మంది మత్స్యకారులకు లబ్ధి చేకూరేలా ప్రస్తుత 2024-2025 ఆర్థిక సంవత్సరానికి 2.27కోట్ల చేప పిల్లలు చెరువులలో వదలడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. వీటిలో 35 నుంచి 40 ఎం.ఎం సైజు గల చేప పిల్లలు 135 లక్షలు, 80 నుంచి 100 ఎంఎం సైజు గల 91 లక్షల చేప పిల్లలను మత్స్య అభివృద్ధి పథకం కింద విడుదల చేసేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. చెరువులలో చేప పిల్లలు వదిలే సమయంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సభ్యులు వాటి నాణ్యతను సక్రమంగా చూసుకోవాలని తెలిపారు. చెరువులకు మంజూరు చేయబడిన మేరకు పూర్తి స్థాయిలో చేప పిల్లలు వదులుతున్నారా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. చేప పిల్లల సైజుని స్కేలుపై కొలిచి నిర్ధారించుకోవాలని, చేప పిల్లలు చలాకిగా ఉన్నాయో లేదో గమనించాలని అన్నారు. చేప పిల్లలను వదిలే సమయంలో ఆయా సంఘాల సభ్యులు తప్పనిసరిగా ఉండి అన్ని అంశాలను జాగ్రత్తగా చూసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. చేప పిల్లల సైజులో కానీ వాటి రకాలలో నిష్పత్తిలో ఏవైనా తేడాలు ఉన్నట్లయితే వెంటనే జిల్లా మత్స్యశాఖ అధికారులకు లేదా కలెక్టర్ కార్యాలయానికి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**ఎడపల్లి, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్**



ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ కార్మికులు సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటా నికి పాలాభిషేకం చేశారు. జీపీ కార్మికుల 10 నెలల బకాయి ఉన్న వేతనాలు చెల్లిం చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వేతనాల మంజూ రుకు కృషి చేసిన మంత్రి సీతక్క,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్ శేఖర్, వాటర్ మెన్ మంజూర్, కార్మికులు స్వామి, రత్నయ్య, డ్రైవర్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుడికి ధడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు.. ఏకంగా రూ.100కు చేరువలో....

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్**

అకాల వర్షాల వలన మార్కెట్లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలపై పెను భారం పడుతోంది. వారి స్తోమతలో కూరగాయలు కొనలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు సైతం విపరీతంగా పెరగడంతో పూట గడవని స్థితిలో ఉన్నారు. ఇప్పుడు కూరగాయాల ధరలు పెరగడంతో జనాలు ఒక్కసారిగా అవాక్కవుతున్నారు. కొందరైతే కూరగాయాల కొనేందుకు ధైర్యం రాక ఉట్టిచేతులతో ఇంటి దారి పడుతున్నారు. ధరలు ఎప్పుడు తగ్గుతాయా? అని ఆశగా ఎదురుచూస్తున్నారు. వర్షాల వలన దిగుబడి తగ్గడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ క్రమంలో కూరగాయాల ధరలు జిల్లాలో ఏకంగా రూ.100కు చేరువలో ఉన్నాయి. ఇప్పటికే టమోటా రూ.100 పలుకుతోంది. జిల్లా వ్యాప్తంగా గత వారం ఉల్లి కేజీ రూ.60 ఉండగా.. ఇప్పుడు రూ.80కి చేరింది. టమోటా గతవారం కేజీ రూ.50 నుంచి 60 మధ్యలో ఉండగా, కొన్ని ప్రాంతాల్లో రూ.100 పలుకుతుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో రూ.80 నుంచి 90 మధ్య పలుకుతోంది. దసరా పండుగ నాటికి అన్ని కూరగాయాలు రూ.100 చేరువ కావొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## కలుపు నివారణకు టోరి సూపర్

గాంధారి, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్




వ్యవసాయంలో రైతులకు ప్రధాన అవరోధం కలుపు మొక్కలు.ఇలాంటి కలుపు మొక్కల నివారణకు టోరి సూపర్ అనే గడ్డి మందు చక్కగా పనిచేస్తుందని ఇన్సెక్టిసైడ్ ఇండియా ఏరియా మేనేజర్ నరేష్ తెలిపారు. ఆదివారం గాంధారి మండలంలోని గుడిమేట్, చిన్న పోతంగల్ గ్రామాలలో రైతులకు కలుపు మొక్కల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో చేపట్టే మెలకువల గురించి వివరించారు. ప్రత్యేకంగా మొక్కజొన్న లో కలుపు నివారణకు చేపట్టవలసిన విధానాన్ని తెలిపారు. ఇన్సెక్టిసైడ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారు కలుపు నివారణకు కొత్తగా టోరి సూపర్ అనే గడ్డి మందును లాంచింగ్ చేయడం జరిగిందన్నారు ఈ మందు కలుపు మొక్కలను సమర్థవంతంగా నివారించి చక్కగా పనిచేస్తుందని తెలిపారు.ఎకరానికి 600 గ్రాముల టోరి సూపర్ గడ్డి మందును వాడాలని రైతులకు సూచించారు. టోరి సూపర్ గడ్డి మందును కంపెనీ ప్రతినిధులు ఆయా గ్రామాల రైతుల సమక్షంలో లాంచింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సేల్స్ ఆఫీసర్ శ్రవణ్ గౌడ్, డీలర్లు కొక్కొండ మహేష్, భాస్కర్ కంపెనీ ప్రతినిధులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా మద్ది చంద్రకాంత్ రెడ్డి నియామకం

మొదటిపేజీ తరువాయి..



పంచాయతీరాజ్ సంఘటన్ జాతీయ కోఆర్డినేటర్ గా ఉన్న మద్ది చంద్రకాంత్ రెడ్డి 33 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవిని కేటాయించారు. ఈ సందర్భంగా మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షెట్కార్ ల కృషితో తనకు పదవి లభించిందని, వారికి జీవితాంతం రుణపడి ఉంటానని చెప్పారు. మద్ది చంద్రకాంత్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ప్రకటించడంతో రామేశ్వర్ పల్లి గ్రామంలో ఆదివారం పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆయనను సన్మానించేందుకు పెద్ద ఎత్తున జిల్లా నలుమూలల నుండి పార్టీ నాయకులు తరలివచ్చారు. అనంతరం పార్టీ కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి తరలివచ్చిన పార్టీ నాయకులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

గాంధారి, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం గాంధారిలో ఏర్పాటు చేసినట్లు భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యదర్శి శంకర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక సబ్‌స్టేషన్ వద్ద ఉదయం 10:30 ని. నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ అధికారులు వేదిక వద్ద అందుబాటులో ఉంటారని తెలిపారు. రైతుల గతంలో డీడీ లు కట్టి కనెక్షన్ పొందని వారు, ఇతర విద్యుత్ సమస్యలు ఉన్న ఈ వేదికలో పరిష్కరించబడతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గాంధారి, సర్వాపూర్, శెట్పల్లి సంగారెడ్డి, లింగంపేట్ సబ్‌స్టేషన్ పరిధిలోని రైతులు, ప్రజలు పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

## నేడు ఏఎంసి పాలకవర్గం ప్రమాణస్వీకారం

గాంధారి, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్

గాంధారి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం సోమవారం జరుగనున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మండల కేంద్రంలోని మారుతీ ఫంక్షన్ హాల్ లో జరిగే ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ శెట్కార్ హాజరు కానున్నట్లు తెలిపారు. నూతన పాలకవర్గం చైర్మన్ గా బండారి పరమేశ్వర్, వైస్ చైర్మన్ గా ఆకుల లక్ష్మణ్ తో పాటు సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలి

బిక్కనూర్, అక్టోబర్ 6 సూర్యా మేజర్ న్యూస్ :

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలో ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని అఖిలపక్ష నాయకులు తీర్మానించారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో దుర్గామాత ఉత్సవాలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తునికి వేణు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే శరన్నవరాత్రులు, దసరా రోజు నిర్వహించే కార్యక్రమాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తాటిపాముల లింబాద్రి, గంగల భూమయ్య, అందె దయాకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, నరసింహారెడ్డి,బల్యాల సుదర్శన్, అందె మహేందర్ రెడ్డి, బోడ నరేష్, బోండ్ల రామచంద్రం,




న్యాయవాది రాజబాబు గౌడ్, అంబల్ల మల్లేశం, రాజిరెడ్డి, డప్పు రవి, తాటికొండ బాబు, చైతన్య పట్టణంలోని వివిధ దేవి మండప ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు

## సహాయనిధి పంపిణీలో ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే మదన్మోహన్

లింగంపేట్, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ప్రజలందరికీ ఆపద్బాంధవుడులా ఆదుకుంటున్నాడని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర నారాగౌడ్ అన్నారు.ఆయన ఆదివారం లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన దుద్దే సత్యనారాయణకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్వోసి చెక్కును అందజేశారు.ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం బాధితునికి 28,500/-రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్ కాంగ్రెస్ నాయకులు బైరయ్య,సంగయ్య,మదర్ పాషా లు పాల్గొన్నారు.

## ఆర్మూర్ జర్నలిస్టు కాలనీలో స్వచ్ఛభారత్

ఆర్మూర్ ప్రతినిధి, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్

లింగంపేట్ మండలంలోని మెంగారం గ్రామంలో ఆదివారం దుర్గమాత విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గ్రామానికి చెందిన యువకులు గ్రామంలో దుర్గామాతను విగ్రహం ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో దుర్గామాతకు పూజలు నిర్వహిస్తు ప్రజలందరికీ అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్,బాలా గౌడ్, సంపత్,రాజు,అరవింద్,దత్తు పాల్గొన్నారు.



## మెంగారంలో అన్నసంతర్పణం

లింగంపేట్, అక్టోబర్ 06 సూర్య, మేజర్ న్యూస్



లింగంపేట్ మండలంలోని మెంగారం గ్రామంలో ఆదివారం దుర్గమాత విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన యువకులు గ్రామంలో దుర్గామాతను విగ్రహం ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో దుర్గామాతకు పూజలు నిర్వహిస్తు ప్రజలందరికీ అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, బాలా గౌడ్, సంపత్, రాజు, అరవింద్, దత్తు పాల్గొన్నారు.

## ఆర్మూర్ జర్నలిస్టు కాలనీలో స్వచ్ఛభారత్

ఆర్మూర్ ప్రతినిధి, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్

ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కాలనీలోని ఒకటవ వీధి మెయిన్ రోడ్డులో ఉన్న రోడ్లను శుభ్రం చేసి మురికి కాలువలను పరిశుభ్ర పరచారు. అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ కాలనీ, సమాఖ్య కాలనీ కార్యక్రమం 65 వ వారానికి చేరుకుంది. ఈ సందర్భంగా కాలనీ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు సుంకే శ్రీనివాస్, గడ్డం శంకర్, ఎల్ టి కుమార్ మాట్లాడుతూ ప్రతి వారం నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కాలనీ సభ్యుల సహకారంతో 100 వారాల వరకు కొనసాగిస్తామని అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని వివిధ కాలనీలకు ఆదర్శంగా నిలుస్తూ స్వచ్ఛ భారత్ చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో కాలనీలోని ప్రతి



ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకున్న విధంగా అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. కాలనీవాసులు.ఎలాంటి రోగాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కొక్కెర భూమన్న, ఎర్ర భూమయ్య, కొంచెం రాజు, రవి, గణేష్, రాజ్ కుమార్, సాయన్న, ఖదీర్, భాస మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న విగ్రహానికి ఘనంగా నివాళి

ఆర్మూర్ ప్రతినిధి, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్



స్వతంత్ర సమరయోధుడు పోరాట యోధుడు వడ్డే ఓబన్న 178 వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఘనంగా నివాళు లర్పించారు. పట్టణంలోని శాస్త్రి నగర్ లో గల విగ్రహానికి ఆదివారం కౌన్సిలర్ ఖాందేశ్ సంగీత పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తో పాటు ఓబన్న చేసిన సాహసోపేతమైన పోరులో భీకర పోరాటం సాగించి సైనిక అధ్యక్షుడిగా ఓబన్న పోషించిన విరోచిత పాత్ర చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. వడ్డే ఓబన్న 9,000 మంది సైనికులతో కలిసి బ్రిటిష్ వారిపై విరామం లేని పోరాటం చేశారని కొనియాడారు. వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖాందేశ్ సత్యం, సంతోష్ నగర్ వడ్డెర సంఘం పెద్దలు గండికోట రాజన్న, మాయని ఎల్లయ్య, రాజారాం, దండుగుల వెంకటి, మక్కల సాయినాథ్, బండారి నరేష్, మహేష్, సాగర్, ఎల్లయ్య, మహిళా సంఘం సభ్యులు గోదావరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కుంటను చెరబట్టారు

### పన్నెండు ఎకరాలకు పైగా మాయం

మాక్లూర్, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్

ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జాలకు తెగ బడుతున్నారు.అక్రమార్కులు ప్రభుత్వ భూమా? కుంటనా? అనేది పట్టించుకోకుండా వెంచర్లు వేస్తూ అమ్మకాలకు పాల్పడుతున్నారు. మాక్లూర్ మండలంలోని మాణిక్ భండారు లో గల బచ్చల కుంట 8 ఎకరాల విస్తీర్ణం మరియు దేవాదాయ శాఖ భూమి 4 ఎకరాల భూమి మొత్తం 12 ఎకరాల భూమి కబ్జాకు గురైనట్లు సమాచారం.కుంట ఆనవాళ్లు కనిపించకుండా మొరం వేసి చదును చేశారు.ఇంత జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామావాసులు మండిపడుతున్నారు.





**రు.కోట్లలో దందా**

మాణిక్ భండారు కార్పొరేషన్ గా ఏర్పడిన తర్వాత బచ్చల కుంటను కబ్జా చేసి ప్లాట్లుగా మార్చారు.రెవెన్యూ రికార్డుల్లో కుంటగానే ఉన్నప్పటికి పక్కనున్న సర్వే నెంబర్లు వేసి రిజిస్టర్ చేశారని సమాచారం.కుంటను ప్లాట్లుగా మార్చి రు. లక్షలకు విక్రయిస్తున్నారు.8 ఎకరాలు ఉన్న కుంట కబ్జాకు గురైనట్లు అధికారులు అనధికారికంగా పేర్కొంటున్నారు.

**మున్సిపల్,రెవెన్యూ అధికారులకు పిర్యాదులు**

రు. కోట్ల విలువైన బచ్చల కుంట మరియు దేవాదాయ భూములను కాపాడాలని.. ఆక్రమణలను ఆపి కుంటను యథాస్థితికి తీసుకురావాలని ప్రజలు మున్సిపల్, రెవెన్యూ అధికారులకు పిర్యాదులు చేస్తున్నారు. కుంటను ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్ లో హైడ్రా తరహా చర్యలను స్థానికంగా కూడా అమలు చేయాలని కోరుతున్నారు.


**చర్యలు తీసుకుంటాం.. శేఖర్ తహశీల్దార్ మాక్లూర్**

బచ్చల కుంట కబ్జాకు గురైన స్థలం గుర్తించి స్వాధీనం చేసుకుంటాం. అక్రమార్కులపై చట్టరీత్య చర్యలు తీసుకుంటాం. అక్రమాణలపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తాం.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

బిక్కనూర్, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్

మండల కేంద్ర శివారులో 44వ జాతీయ రహదారిపై డీసీఎం వ్యాను ముందు వెళ్తున్న లారీని ఢీకొనడంతో డీసీఎం వ్యాన్ లో ఉన్న డ్రైవర్ అబిద్ అబ్దుల్ (36) మృతి చెందగా, క్లీనర్ సంతోష్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై సాయి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఖాళీ ప్లాస్టిక్ బాక్సుల లోడు అదిలాబాద్ వెళుతున్న డీసీఎం వ్యాను ముందుగా వెళుతున్న లారీని వెనుక నుండి ఢీకొనడంతో అదే జిల్లా గుడిహత్నూర్ కు చెందిన అబిద్ అబ్దుల్ మృతి చెందినట్లు ఈ మేరకు శవాన్ని పంచనామ నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు




## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మాక్లూర్, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్

మండలంలోని మాణిక్ భండారు, మదన్ పల్లి, చిన్నాపూర్, వల్లాభపూర్, చిక్లీ గ్రామాలలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బీజేపి మండల అధ్యక్షుడు సురేశ్ నాయక్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు ప్రవీణ్ రెడ్డీ, రమేష్, వినోద్, రాజేందర్, నరేందర్, సతీష్, లక్ష్మణ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవర్ అన్నలు రోడ్డు పైన జరా జాగ్రత్తగా వాహనాలు చూసి నడపండి

# ప్రాణాలు కాపాడుకోండి, ఇతరుల ప్రాణాలు కాపాడండి

**కమ్మరపల్లి, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్**



గత రెండు రోజుల కిందట కమ్మర్పల్లి నుండి ఉప్లూర్ రోడ్డు మార్గమధ్యలో వరి కోత హార్వెస్టర్ వాహనం మరియు బైక్ రోడ్డు ప్రమాదంలో కమ్మర్పల్లి మండల కేంద్రానికి చెందిన చింత గణేష్ మృతి చెందిన కేసులో నిందితుడైన హార్వెస్టర్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన డ్రైవర్ అగు కిరణ్ కుమార్ దాస్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది,గౌరవ న్యాయస్థానంలో హాజరు పరిచనైనదని భీంగల్ సీఐ నవీన్ కుమార్ తెలిపినాడు. ఈ విధంగా అవగాహనా లేని డ్రైవర్ వాళ్ళ అనేక ఇతరుల ప్రాణాలు పోవడం జరుగుతుంది కావున అనుభవం ఉన్న ఓపిక ఉన్న వాళ్ళను పెట్టుకొని తగు జాగ్రత్తలు వాహనాల ఓనర్స్ తీసుకోవాలని రోడ్డు పైన వాహనాలు చూసి రోడ్డు ఎక్కించాలి పెద్ద వాహనాలు కాబట్టి వాహన వెంబట ఇద్దరు తోడు మనషులు కచ్చితంగా ఉంచుకొనిఎక్కడ కూడా ఎవ్వరికీ ఎలాంటి ఇబ్బంది హాని కలుగకుండా డ్రైవర్స్ తో పాటు ఓనర్స్ కూడా జాగ్రత్త గా వ్యవహరించలని ఈ సందర్బంగా భీంగల్ సీఐ మరియు కమ్మర్పల్లీ ఎస్ఐ తెలపడం జరిగింది

# రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సంతోష్ రెడ్డి

## ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

**కామారెడ్డి, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి జిల్లాకు చెందిన సత్తవ్వ (68) కు హైదరాబాద్ లోని ప్రైవేట్ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అత్యవసరంగా అవసరం కావడంతో ధర్మారావుపేట గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సంతోష్ రెడ్డి మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి ఓ పాజిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ., గతంలో చాలా సందర్భాల్లో అత్యవసర పరిస్థితులలో ఉన్నవారికి రక్తాన్ని అందజేసి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్న సంతోష్ రెడ్డికి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు,యువత రక్త దానానికి ముందుకు రావాలని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలని అన్నారు. ఈ రక్తదానంలో యువత ముందుండాలని ఆయన కోరారు ఎందరో అభాగ్యుల నాలు కాపాడు కాపాడిన వారము అవుతామని అయన పేర్కొన్నారు.



# లలితా త్రిపుర సుందరి దేవి గా దర్శనమిచ్చిన అమ్మవారు

**సదాశివనగర్, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్**

దుర్గామాత ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శ్రీ దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా నాగవరోజైనా ఆదివారం లలితా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామంలోని దుర్గా యువసేన ఆధ్వర్యంలో భక్తులు లలితా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భవాని మాల ధరించిన భక్తుల నినాదాలతో మార్మోగుతుంది. హిందూ బంధువులందరూ పూజా కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి కరుణాకటాక్షాలకు పాత్రులు కాగలరని నిర్వాహకులు కోరారు



# మార్కెట్ కమిటీ చైర్మన్ కు ఘన సన్మానం

**బీబీపేట్, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్**



బీబీపేట్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా నియామకమైన బిక్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, డైరెక్టర్ రమేష్ ను జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ మండల రైతుబంధు సమితి అధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు చందుపట్ల విఠల్, చంద్రాగౌడ్ ,సొసైటీ డైరెక్టర్ గుట్ట మల్లేశం, మాజీ సర్పంచ్ వెంకటేశం, నాయకులు అరుణ్ శర్మ, నరేందర్, చంటి గౌడ్ లు పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ., బీబీపేట్ మండలానికి ఏఎంసి చైర్మన్ పదవి ఇచ్చినందుకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# దుర్గామాత మండపాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

**బాన్సువాడ, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్**



బాన్సువాడ పట్టణంలో ఏర్పాటు చేసిన పలు దుర్గామాత మండపాలను ఆదివారం కాంగ్రెస్ నాయకులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ., ఈ నవ రాత్రులు ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించి ఆశీర్వాదం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాత బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ మండల అధ్యక్షులు మంత్రి గణేష్, యువజన కాంగ్రెస్ బాన్సువాడ నియోజకవర్గ నాయకులు మొహమ్మద్. యూనుస్, బాన్సువాడ పట్టణ కౌన్సిలర్ బాడీ శ్రీనివాస్ కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్.టి సెల్ కో ఆర్డినేటర్ అంబర్ సింగ్, యువజన నాయకులు కొండని రాము, వాసిఫ్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా

# బతుకమ్మ సంబరాలు

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 06**



సాందీపని డిగ్రీ కళాశాల మరియు శ్రీ సాందీపని జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో విద్యార్థినిలు రకరకాల పువ్వులతో బతుకమ్మలను పేర్చి, ఆడి పాడి బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు హరిస్మరణ్ రెడ్డి, బి. బాలాజీ రావు, కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబు, మనోజ్ కుమార్, రాజేందర్, సవిత మమత సౌజన్య, అలేఖ్య, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నర్సింగ్ ఆనంద్ ను కఠినంగా శిక్షించాలి

**ఎడపల్లి, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్**

మొహమ్మద్ ప్రవక్త కుటుంబం పై అనుచిత వాక్యాలను చేస్తే సహించబోమని, నర్సింగ్ ఆనంద్ మహారాజ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం నెహ్రూ నగర్ గ్రామంలోని జమ మసీద్ కమిటీ ఆధ్వర్యంలో 6 వ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎడపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ., ఉత్తర్ ప్రదేశ్ గజియాబాద్ కు చెందిన నర్సింగ్ ఆనంద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూన్నమన్నారు. గజియాబాద్ లో ఉన్న నర్సింగ్ ఆనంద్ అనే పూజరి ముస్లింలకు ప్రియమైనటువంటి మహమ్మద్ ప్రవక్త గురించి అవమానకర, తప్పుడు వ్యాఖ్యలు ముస్లిం మైనారిటీల మనస్సులను గాయపరిచే విధంగా ఉన్నాయని అన్నారు. దీనివల్ల శాంతి యుత వాతావరణంలో మత విద్వేషాలు జరిగే ప్రమాదం ఉన్నదని తెలిపారు. అలాంటి వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. మొహమ్మద్



ప్రవక్త పై చేసిన అనుచిత వాక్యాలకు గాను బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమా మసీద్ అధ్యక్షులు షేక్ బాబు, ఎంఐఎం జనరల్ సెక్రటరీ సయ్యద్ షౌకత్ అలీ, మదర్సా ప్రెసిడెంట్ అబ్దుల్ ముజీబ్, తెరాస పార్టీ నాయకుడు అక్బర్ నవాజ్, సయ్యద్ ఆయాజ్, సోయల్ కురిసి, మాజీ ఉపసర్పంచ్ ఫెరోజ్, సయ్యద్ రఫీక్, మొహమ్మద్ షాబాద్, సాబేర్, షేక్ అల్మాస్, నెహ్రు నగర్ గ్రామానికి చెందిన మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# లిక్కర్ అమ్మితే 50వేల జరిమానా

**కామారెడ్డి, అక్టోబర్ 06 సూర్య, మేజర్ న్యూస్**

- గ్రామస్తుల తీర్మానం కార్యదర్శికి అందజేత
- ఆదర్శ గ్రామంగా నిలువాలని గ్రామస్తుల నిర్ణయం
- కామారెడ్డి జిల్లా ఆజామాబాద్ గ్రామస్తుల తీర్మానం



ఏ గ్రామంలో చూసినా పట్టణంలో చూసిన మద్యం అమ్మకాల జోరు కొనసాగుతున్న ఈ రోజుల్లో తమ గ్రామంలో మద్యం అమ్మకాలు చేపడితే 50 వేల జరిమానా కట్టాల్సిందేనని ఆదివారం గ్రామస్తులు తీర్మానం చేసిన సంఘటన కామారెడ్డి జిల్లా ఆజామాబాద్ గ్రామంలో వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి గ్రామంలో యువకులు అతిగా మద్యం సేవిస్తుండడంతో ఇండ్లలో ఘర్షణలు తలెత-్తతుండడంతో గ్రామ పెద్దలు అందరు కలిసి గ్రామంలో మద్యం అమ్మకాలు చేపట్టా వద్దని చర్చించారు. వారితో పాటు యువకులు కూడా మద్యం అమ్మకాలు గ్రామంలో జరగనివ్వవద్దని తీర్మానం చేశారు. ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలువాలని గ్రామస్తులు కంకణం కట్టుకున్నారు. అనుకున్నదే తడవుగా గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో మద్యం అమ్మకాలు చేపట్టవద్దని తీర్మానించి తీర్మానాన్ని గ్రామ కార్యదర్శికి అందజేశారు. గ్రామంలో మద్యం అమ్మకాలు చేపడితే 50000 జరిమానా విధించాలని తీర్మానించారు. ఈ కట్టుబాట్లు ఎన్ని రోజులు ఉంటాయో చూడాలి మరి.

# అబ్దుల్ కలాం స్ఫూర్తితో సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**సదాశివనగర్, అక్టోబర్ 06 సూర్య, మేజర్ న్యూస్**




సమాచార హక్కు చట్టన్ని అబ్దుల్ కలాం స్ఫూర్తితో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమాచార హక్కు చట్ట రాష్ట్ర డైరెక్టర్ యం.ఏ. సలీం అన్నారు. ఆదివారం సదాశివ నగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలోని అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని 2005లో ఏపీజే అబ్దుల్ కలాం ప్రారంభించారన్నారు. సమాచార హక్కు చట్టం వచ్చి 19 సంవత్సరాలు అవుతున్న ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లక పోవడం బాధాకరమన్నారు. ఈనెల 11 వరకు సమాచార హక్కు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 11 న కలెక్టర్ చేతుల మీదుగా వారోత్సవాల్లో భాగంగా కేక్ కటింగ్ ఉంటుందని, పేద ప్రజలకు సామాన్యులకు ఈ చట్టం గురించి తెలియజెసందేకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార బోర్డు ఏర్పాటు చేయాలని లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. సమాచార హక్కును దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షుడు సదక్ అలీ, మండల జనరల్ సెక్రెటరీ నితిన్ గౌడ్, ఆర్టిఏ సభ్యులు అల్తాఫ్, రంగమ్మోహన్, లింగం, గ్రామస్తులు మోసర్ల శ్రీకాంత్ రెడ్డి,తండా స్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# యాంత్రిక జీవనం తో అనారోగ్య సమస్యలు...? యోగ పై ఆసక్తి చూపుతున్న జనం..!



**ఎల్లారెడ్డి, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్**

ప్రతి మనిషి నిత్య జీవితంలో శారీరక శ్రమ తగ్గడం యాంత్రిక జీవనంతో పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి నడక సైతం తగ్గిపోవడం రెడీమేడ్ ఫుడ్ తో శ్రమలేని జీవితంతో కొలెస్ట్రాల్ పెరగడం వ్యాధులకు కారణము అవుతున్నాయి. వీటి నివారణ కు అలోపతి మందులకు బదులు ఇటీవల ప్రాచుర్యం పొందిన యోగా పట్ల పలువురు ఆసక్తి చూపుతున్నారు. యోగా శిక్షణతో పాటు మార్నింగ్ వాక్ కు ప్రాధాన్యత పెరిగింది గతంలో ఎక్కడికైనా నడిచి వెళ్లడం జరిగేది ప్రస్తుతం ఇంట్లో నడవడం తప్ప బయటకు వెళ్తే వాహనాలను వినియోగిస్తున్నారు కూర్చున్న చోటే పనులకు సెల్ ఫోన్లో సమాచారంతో తెలుసుకోవడంతో ఉబ కాయం పెరిగిపోతుంది గ్రైండర్ కుక్కర్లు రావడంతో మహిళలకు శారీరక శ్రమ లేకుండా పోయింది గతంలో పిండి కోసం విసురాయిని వినియోగించడం లాంటి వాటితో శారీరక అవయవాల కదలికతో పని కల్పించే ప్రక్రియ ఉండేది అన్ని రెడీమేడ్ రావడంతో శ్రమలేని పరిస్థితి నెలకొంది ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు పలువురు నడకతో పాటు ఉదయం యోగా తరగతులకు వెళ్లేందుకు ప్రస్తుతం ఆసక్తి చూపుతున్నారు ఎల్లారెడ్డి పట్టణంలోని యోగశిక్షణలో ఉచితంగా సేవలు యోగా గురుజి నాగరాజ్ గౌడ్ తో పాటు నామ శ్రీకాంత్ అందిస్తున్నారు. ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు అలోపతి మందులకు తగ్గని రోగాలు సైతం యోగ ఆసనాలతో తగ్గుతున్నాయి. పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల్లో మానసిక వికాసానికి ఆరోగ్యానికి ధ్యానం తో పాటు యోగా తరగతులను అరగంట సేపు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు..!





# గురు బసంత్ సేవలు చిరస్మరణీయం

**బాన్సువాడ, అక్టోబర్ 06, సూర్య మేజర్ న్యూస్**



గురు బసంత్ సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురు బసంత్ స్మారక సీనియర్స్ క్రికెట్ టోర్నమెంట్ను ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజ్ తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ముందుగా గురు బసంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోచారం, కాసుల క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. బసంత్ జ్ఞాపకార్థం క్రీడాపోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, ఖలేక్, ఎజాజ్, క్రీడాకారులు బాల్నాథ్, దేవేందర్, రమణ, అయాజ్, అమీన్, వాజిద్, ఫైసల్ పాల్గొన్నారు.

## నూతన బోర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

కామారెడ్డి, అక్టోబర్ 06 సూర్య, మేజర్ న్యూస్



కామారెడ్డి పట్టణంలోని 14వ వార్డులో నీటి సమస్య ఉందని దేవునిపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి ఆదివారం బోర్ వేయించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నూతన బోర్ కి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ., చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలు నీటిగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోని బండారి శ్రీకాంత్, కాలనీ అధ్యక్షులు రవీందర్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంబాభిషేక కరపత్రాల ఆవిష్కరణ

బాన్సువాడ, అక్టోబర్ 06 సూర్య, మేజర్ న్యూస్



బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రములో నూతనంగా నిర్మించిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి - సాయిబాబాల దేవాలయము యంత్ర - విగ్రహ - ప్రతిష్ట మరియు మహకుంభాబిషేక మహెూత్సవ ఆహ్వాన కరపత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, శ్రీ సాయి అయ్యప్ప చారిటబుల్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు ఆర్థిక సాయం...!

ఎల్లారెడ్డి, అక్టోబర్ 06 సూర్య, మేజర్ న్యూస్





ఎల్లారెడ్డి మండలం లోని మాచాపూర్ గ్రామంలో మహమ్మద్ ముక్తార్ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఎమ్మెల్యే మదన్ మోహన్ ,ఆదేశాల మేరకు ఆదివారం మాచాపూర్ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త ముక్తార్ వద్దకు వెళ్లి ఆరోగ్య వివరాలను ఆడిగితెలుసుకున్నారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్ రావు గారి ఆదేశాల మేరకు అతనికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేశారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాం రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఉషా గౌడ్, మాజీ జడ్పీటీసీ సామెల్,కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, పద్మా రావ్,యాసిన్,అమృత్, రామాగౌడ్, నారాగౌడ్, పాండు,హాజీ పాషా తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా కేంద్ర పాలన - ఎమ్మెల్యే ధనపాల్

నిజామాబాద్, అక్టోబర్ 06 సూర్య, మేజర్ న్యూస్

బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయడం జరుగుతుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. డా. బిఆర్ అంబేద్కర్ మహనీయుని చరిత్ర మాసిపోకూడదని, అంబేద్కర్ గడిపిన ప్రదేశాలు అన్ని పుణ్యక్షేత్రాలుగా అంబేద్కర్ పేరును ప్రపంచంలో మరింతగా పేరు తెచ్చే విదంగా నరేంద్రమోదీ చేస్తున్నారని అన్నారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యవర్గంలో దళిత మోర్చా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఢిల్లీలో మహనీయుని పేరు మీద 2ఎకరాలలో 100 కోట్లతో స్మారక భవనాన్ని కూడా నిర్మించడం భారతీయులందం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ దేశానికి ప్రథమ పౌరునిగా గౌరవించే రాష్ట్రపతి స్థానాన్ని ఒక దళితుడు రాంనాథ్ కోవిద్,ఎస్టి మహిళకు ఇచ్చి గౌరవించిన పార్టీ బిజెపి అన్నారు. నేటి సమాజంలో దళితులను కేవలం ఒక ఓటు బ్యాంకుగా చూస్తూ వదిలేస్తున్న రాజకీయ పార్టీలను మనం చూస్తున్నామని అన్నారు. ఈ దేశం సుభిక్షంగా సురక్షితంగా ఉండాలని అంబేద్కర్ రాజ్యాంగాన్ని మనకు ప్రసాదిస్తే రాజ్యాంగం గౌరవం లేకుండా పార్లమెంట్ పైన దాడి చేసినోనికి వత్తాసు పలుకుతూ కొన్ని విద్రోహ శక్తులు మనలో ఒకరిగా ఉంటున్నాయన్నారు. రాజకీయ నాయకులు దళితులను ఒక పావుల ఆటవస్తువులుగా ఆడుకొని వదిలేస్తున్నారని దళిత మేధావులంతా గమనించాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్ ఎస్ పార్టీ దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి, దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ అని 10ఏళ్ళు దళితులను అన్యాయం చేసిందని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీకి దళితులు అంటే ముందు నుండి చిన్న చూపే అన్నారు. ఎన్నికల్లో 6 గ్యారెంటీలు, ఐదు డిక్లరేషన్లుహామీలతో తెలంగాణాలో అధికారంలోకి రావడం జరిగిందని, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డెక్లరేషన్ పేరు మీద దళితులను పచ్చి మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పేరు మీద దళితులకు 12లక్షలు ఏమైనాయి అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జాగా ఉంటే 6 లక్షల ఊసే లేదన్నారు ఇండ్లు లేని దళితన్నలు ఎంతో ఆశతో ఎదురుచూ-స్తున్నారు అని అన్నారు. ఈ



కార్యక్రమంలో కార్పొరేటర్లు, సాయి వర్ధన్, బట్టు రాఘవేందర్, బీజేపీ ఎస్సి మోర్చా




## నవరాత్రి ఉత్సవాలు

### అన్నదానం చేసిన నవదుర్గ సేవ సమితి

రాజంపేట, అక్టోబర్ 06 సూర్య, మేజర్ న్యూస్



రాజంపేట మండల కేంద్రంలో నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. నాలుగవ రోజు అమ్మవారు అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని గుండారం, తలమడ్ల ఆరుగొండ రాజంపేట గ్రామాలలో దుర్గామాత విగ్రహాలు ప్రతిష్టించారు, ఈ సందర్భంగా ప్రతీ రోజు ఉదయం సాయంత్రం భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని కొలిచారు, అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు, రాత్రి మండపాల వద్ద దాండియా ఆటలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు భక్తులు పాల్గొన్నారు...